COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
**తేదీ : 22 మే, 2018.**

# అరెస్టులకు ఖండన

కృష్ణా జిల్లా నందివాడ మండలంలో దళితుల ఇళ్ళ స్థలాల చుట్టూ అక్రమంగా చేపల చెరువులు త్రవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న వారిని పోలీసులు అరెస్టు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది.

నందివాడ మండలం తమెరిస గ్రామ శివారు అంకన్నగూడెంలో దళితులు గత కొంతకాలంగా చేపల చెరువుల వల్ల అంకన్నగూడెం ఖాళీ చేసి రోడ్డు ప్రక్కన నివశిస్తున్న 84 నిరుపేద దళిత కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు ఇచ్చి, పట్టాలు పంపిణీ చేసింది. కానీ ఆ గ్రామ పెత్తందార్లు దళితులు ఇళ్ళు నిర్మించుకోవడానికి వీలు లేకుండా దళితుల ఇళ్ళ స్థలాల చుట్టూ ఉన్న భూములన్నింటినీ అనుమతులు లేకుండా చేపలు చెరువులు త్రవ్వారు. మత్స్యశాఖ, రెవెన్యూశాఖ నిర్లక్ష్యం వల్ల దళితుల నివాస స్థలాలు నిరుపయోగంగా మారాయి. గత కొద్దిరోజులుగా అక్రమ చేపల చెరువులకు వ్యతిరేకంగా దళితులు ఆందోళన చేస్తున్నారు. దళితులకు సంఘీభావంగా ఈ రోజు రాస్తారోకోలో సిపిఐ(యం), సిపిఐ, బిఎస్పీ, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఆందోళనను అడ్డుకొని సిపిఐ(యం) కృష్ణా (తూర్పు) కార్యదర్శి ఆర్.రఘు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.సి.పి. రెడ్డి, నాయకులు వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రాజేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు యన్.మురళీకృష్ణ రెడ్డి దళిత నాయకులు దారం ఉపేంద్రతోపాటు మరో 15 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అనుమతులు లేని చెరువులపై చర్యలు తీసుకోకుండా అధికార యంత్రాంగం చూపిన నిర్లక్ష్యం వల్ల పెత్తందార్లు కోర్టును సైతం తప్పుదారి పట్టించి తమకు అనుకూలంగా పోలీసు రక్షణను ఏర్పాటు చేసుకున్నారు.

జిల్లా కలెక్టర్ చెరువుల త్రవ్వకాలను ఆపేయమని ఆదేశాలు జారీ చేసినా యధేశ్చగా త్రవ్వకాలు కొనసాగుతున్నాయి. వెంటనే వాటిని ఆపాలని, అక్రమ చెరువులను అడ్డుకొని దళితుల నివాస స్థలాలు మెరక చేయించి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి